ప్రజాశక్తి

శనివారం 14 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

స్వర్ణాంధ్ర విజన్ ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పది సూత్రాల వృద్ధి సోపానాలతో

స్వర్ణాంధ్ర విజన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం వేదికగా జరిగింది. పది సూత్రాల వద్ధి సోపానాలతో దీనిని రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల నవపథం ఆవిష్కృతమైంది. ఆవిష్కరణ సభకు ముందుగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కలిసి వివిధ రంగాల్లో సాధికారత దిశగా (మిగతా 2లో)

అన్నదాతలను మోసగించిన 'కూటమి'

- వైసిపి ప్రదర్శన, ధర్నాల్లో నేతల ఆగ్రహం
- విజయవాడలో నేతల అరెస్టు, బందరులో ధర్నా
- డిఆర్‌ఒలకు వినతిపత్రాల అందజేత

విజయవాడ మేయర్, డిప్యూటీ మేయర్లు రాయన భాగ్యలక్ష్మి, అవుతు శ్రీశైలజారెడ్డిలను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : అన్నదాతలు కూటమి పాలనలో అడుగడుగునా దగా పడుతున్నారని వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే అన్నదాతల సంక్షేమానికి కషి చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు గుప్పించిన కూటమి నేతలు గద్దెనెక్కిన అనంతరం ఆరు నెలలుగా వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం వైసిపి ఆధ్వర్యాన విజయవాడ, మచిలీపట్నంలో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ 'అన్నదాతా సుఖీభవ' పేరిట పంట సాగుకు పెట్టుబడి సాయం చేస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఉచిత పంటల బీమా, పంట నష్ట పరిహారానికి మంగళం పాడారన్నారు. రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో దళారులు చొరబడి దగా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అలాగే పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కక.. దక్కిన ధరకే రైతులు తెగనమ్ముకోవాల్సిన దుస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హాయంలో తడిసిన, రంగు మారిన ధాన్యానికి కూడా మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నట్లు (మిగతా 2లో)

మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వైసిపి నేతలు, కార్యకర్తలు

ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు
- ఎంఎల్‌ఎలు సూచించిన వారే కూటమి అభ్యర్థులు !

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. కృష్ణాజిల్లాలోని 2,317 ప్రాదేశిక నియోజకవర్గాలకు, 209 డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిసి)లకు శనివారం ఎన్నికలు జరగనున్నాయి. 3,11,180 మంది ఓటర్లు ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉంది. దీనికి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. 209 మంది గెజిటెడ్ అధికారులను డిసి ఎన్నికల అధికారులుగా నియమించారు. ప్రాదేశిక నియోజకవర్గానికి ఒకరు చొప్పున 2317 మందిని పోలింగ్ అధికారులుగా, జిల్లా స్థాయి అధికారులను ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. సభ్యుల ఎన్నికకు మూడు పద్ధతులను ప్రతిపాదించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో 1978 ప్రాదేశిక నియోజకవర్గాలు, మరో 242 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికలు ఇలా

ఒక్కో డిసి పరిధిలో సగటున 12 ప్రాదేశిక నియోజకవర్గాలున్నాయి. ప్రతిపాదన ద్వారా ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి. దీనిపై ఏకాభిప్రాయానికి రాకుంటే చేతులెత్తడం ద్వారా ఎన్నుకోవాలి. ఈ రెండు పద్ధతుల్లో ఎన్నిక జరగని క్రమంలో స్లిప్‌ల ద్వారా ఓటింగ్ నిర్వహిస్తారు. ఈక్రమంలో ఎన్నికల ప్రాంగణంలో శనివారం ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు సాగునీటి వినియోగదారుల సంఘాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తారు. తొమ్మిది గంటల తర్వాత వచ్చిన వారిని సమావేశానికి అనుమతించరు. తొమ్మిది నుంచి 9.15 వరకు వరకు ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థులను గుర్తిస్తారు. 9.45 నుంచి 10.15 వరకు ప్రాదేశిక నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. 10.15 నుంచి 10.30 వరకు నామినేషన్లు పరిశీలించి సక్రమంగా ఉన్న వాటిని తెలుగు అక్షరమాల వరస క్రమంలో అభ్యర్థుల పేర్లను నిర్ణయిస్తారు. తర్వాత 12.30 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రాదేశిక నియోజకవర్గల సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్నికైన సభ్యులు మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక సమావేశంలో డిసిలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు.

అంతా ఏకపక్షమే !

ప్రతిపక్ష వైసిపి సాగునీటి సంఘ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షంగా జరగనున్నాయి. నీటి వినియోగదారుల సంఘాల సభ్యులు, డిసి అధ్యక్ష, ఉపాధ్యక్షుల పేర్లను కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపాధిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యేల ప్రతిపాదనలను స్థానిక నాయకులు విబేధిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో కూటమి పార్టీల నేతల మధ్య పోటీ నెలకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఎన్‌టిఆర్ జిల్లాలో...

ఎన్‌టిఆర్ జిల్లాలో 1978 ప్రాదేశిక నియోజకవర్గాలకు, 242 సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుక పోలీసు బందోబస్తుతో పాటు ఇతర అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు నోడల్ అధికారి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ జి లక్ష్మీశ టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులకు, తహశీల్దార్లకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి రైతులు సహకరించాలని పులిచింతల ప్రాజెక్టు సర్కిల్ నోడల్ అధికారి, ఎస్ఇ ఆర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

కార్మికులు, రైతులకు అండగా ఎర్రజెండా

వార్త 5లో

- రేపటి నుంచి చల్లపల్లిలో సిపిఎం కృష్ణా జిల్లా 25వ మహాసభలు

దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఎరువుల దుకాణాలు, గోడౌన్లపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - విజయవాడ

విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం ఎరువుల షాపులు, గోదాములల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయనే సమాచారంతో రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్, సంబంధిత శాఖల అధికారులతో 40 బృందాలుగా ఏర్పడి ఉదయం నుండి సాయంత్రం వరకు ఎరువుల దుకాణాలు, గోడౌన్లపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోనూ దాడులు చేశారు. తూకాల్లో లోపాలు, అధిక ధరలకు విక్రయించడం, లైసెన్స్ లేకుండా దుకాణాలు నడపడం గుర్తించారు.

15న మాలల మహాగర్జనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 15వ తేదీన గుంటూరులో అఖిల భారత మాల సంఘాల జెఎసి చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవిప్రసాద్ (రిటైర్డు ఐఆర్ఎస్ అధికారి) అధ్యక్షత మాలల మహాగర్జన జరగనుంది. ఈ మహాగర్జనలో మాలలంతా లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఇండియన్ మాల అసోసియేషన్ (భారతీయ మాల సంఘం) నాయకులు దయాల బాబురావు, సత్యప్రసాద్, బాపూజీ, దాసు వల్లె తదితరులు ఒక ప్రకటనలో కోరారు. వర్గీకరణ వల్ల మాల మాదిగ, ఇతర ఉప కులాల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ వల్ల అందరూ పోటీపడి ప్రతిభావంతులైన వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

టాలెంట్‌ను గుర్తించిన కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల నున్న జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థుల ప్రతిభను గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సహకారం వల్లే తాము ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించిన విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. సంధ్య, భవ్యశ్రీ వెంట పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పి.నాగేశ్వరరావు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు సుబ్బారావు ఉన్నారు.

కిడ్నీ ప్రభావిత గ్రామాలకు కృష్ణాజలాలు సరఫరా చేయాలి

సిపిఎం గంపలగూడెం మండల మహాసభ తీర్మానం

మండల నూతన కార్యదర్శిగా మద్దిరెడ్డి ఎన్నిక

ప్రజాశక్తి - గంపలగూడెం : కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్న మండలంలోని వినగడప, నారికంపాడు తండా, కనుమూరు, అనుములంక గ్రామాలకు కష్ణా జలాలను సరఫరా చేయాలని, గంపలగూడెం-వినగడప గ్రామాల మధ్యన గల కట్టలేరు పైవంతెన నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిపిఎం గంపలగూడెం మహాసభలో తీర్మానించారు. సిపిఎం గంపలగూడెం మండల 8వ మహాసభ శుక్రవారం మండలంలోని తోటమూలలోని వీరాంజనేయ మ్యాంగో గార్డెన్ ఆవరణలో జరిగింది. మండల కమిటీ సభ్యులు జానపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో రైతు భరోసా సొమ్ము చెల్లించాలని, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని తీర్మానించారు. గ్రామాల్లో ఇటీవల కోతుల బెడద తీవ్రతరం కావడంతో పంట చేలు నాశనం కావడమే కాకుండా, గహాల్లో పిల్లల సైతం తిరిగే పరిస్థితి కనిపించడం లేదని, అందువల్ల వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మహాసభలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ధరలను తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం....వాటిని అదుపు చేయడంలో విఫలమైందన్నారు. కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పిన నాయకులు నేడు ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.16 వేల కోట్ల భారం వినియోగదారులపై వేసిందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, మేకల నాగేంద్రప్రసాద్ మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వర్ రెడ్డి, చెరుకు

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

వీరారెడ్డి, నాయకులు పాలెం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకం ఆవిష్కరణ జరిగింది. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మండల కార్యదర్శిగా మద్దిరెడ్డి

సిపిఎం గంపలగూడెం మండల కార్యదర్శిగా మద్దిరెడ్డి వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గువ్వల సీతారామిరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపాలకష్ణ, తేళ్లూరి శాంత కుమారి, మల్లవరపు కుటుంబరావు, బండి వీరబాబు, గుంటుపల్లి వీరభద్రం, బొమ్మరెడ్డి శివరామ కష్ణారెడ్డి ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 285/2023

వెంకంటి నాగ చంద్ర ..వాది

వర్సస్

పార్శ నాగ కుమారి .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

పార్శ నాగ కుమారి భర్త మహేశ్వర రావు,
హిందూ, వ్యాపారం, 36 సం. లు,
డోర్ 41-26/1-57, ఆనంద భవన్ రోడ్డు,
కృష్ణలంక, విజయవాడ, కృష్ణా జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 28-01-2025 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

గిద్దలూరు
తేదీ : 11-12-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మొదటిపేజీ తరువాయి

అన్నదాతలను మోసగించిన 'కూటమి'

గుర్తు చేశారు.

విజయవాడలో నేతల అరెస్టు

విజయవాడలో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేయాలని ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ నేతృత్వంలో వైసిపి శ్రేణులు నగరంలోని కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలు దేరాయి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి రైతులతో కలిసి వైసిపి శ్రేణులు కలెక్టరేట్ సమీపంలోని మ్యూజియం రోడ్డుకు చేరుకున్నాయి. అయితే అక్కడ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఇతరప్రాంతాల నుంచి వచ్చిన వారికి అడుగడుగునా అడ్డంకులు సష్టించారు. దీంతో పోలీసులు, వైసిపి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ర్యాలీకి బయలుదేరిన దేవినేని అవినాష్‌ను మొగల్‌రాజపురంలోని నైస్ బార్ వద్ద అడ్డుకున్నారు. కారులోంచి దించి వేశారు. దీంతో అవినాష్ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ధర్నాలు, రాస్తారోకోలు చేయడం లేదని, శాంతియుతంగా కలెక్టరేట్లో వినతి పత్రం అందజేసేందుకు వెళుతున్నామని చెప్పినా వినకుండా పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణును లబ్బీపేటలోని ఇంటి నుంచి బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. దీంతో ఆయన ఇంటివద్దనే రైతులతో కలిసి ఆందోళనకు దిగారు. కొద్దిసేపటికి కలెక్టరేట్‌కు బయలుదేరిన విష్ణును పోలీసులు అరెస్ట్ చేశారు. కలెక్టరేట్ సమీపంలోని మ్యూజియం రోడ్డుకు చేరుకున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులను పోలీసులు అరెస్ట్ చేసి నగరంతోపాటు నగర శివారులోని వివిధ పోలీసు స్టేషన్‌లకు తరలించారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, పీఏసీ సభ్యులు షేక్ ఆసిఫ్, అవుతు శ్రీనివాసరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కొందరు మహిళా నేతలను పోలీసులు అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం, నున్న, అజిత్‌సింగ్ నగర్ పోలీసు స్టేషన్లకు తరలించారు. మ్యూజియం రోడ్డు వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డిలతో పోలీసులు దురుసుగా వ్యవహరిస్తూ వాగ్వాదానికి దిగారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు కూడా వెళ్లనీయకుండా అడ్డుకుంటారా? అంటూ వారు పోలీసులను నిలదీశారు. పోలీసుల తీరుకు నిరసనగా అవుతు శ్రీశైలజారెడ్డి రోడ్డుపై బైఠాయించారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా వారిపట్ల దురుసుగా ప్రవర్తించారు. మేయర్, డిప్యూటీ మేయర్లను అరెస్ట్ చేసి పోలీసులు బలవంతంగా వ్యాన్‌లో గవర్నర్‌పేట స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల కళ్లు గప్పి అక్కడ నుంచి తప్పించుకుని విజయవాడ చేరుకున్నారు. కోర్టుల సముదాయం వద్దకు చేరుకున్న మొండితోక అరుణ్, తన్నీరు నాగేశ్వరరావు అక్కడ ఉన్న పోలీసుల కంట పడకుండా కార్యకర్తల బైక్‌పై వెనుక కూర్చొని కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. గేట్లు వేసి ఉండడంతో గోడ దూకి కలెక్టరేట్‌లోకి వెళ్లారు. వారితోపాటు వైసిపి నాయకులు సర్నాల తిరుపతిరావు, విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివాసరావు, లీగల్‌సెల్ నాయకులు ఒగ్గు గవాస్కర్ మరికొందరు వెళ్లారు. తాము వినతి పత్రం ఇచ్చి తీరాల్సిందేనంటూ వెళ్లి డీఆర్వో లక్ష్మీనరసింహంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, అలంపూర్ విజయలక్ష్మి, ఎండి షాహినా సుల్తానా హఫీజుల్లా, ఇసరపు దేవీ రాజారమేష్, బంకా భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ధర్నా

మచిలీపట్నంలోని కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద వైసిపి నేతలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ ఎంఎల్‌ఎలు సింహాద్రి రమేష్, కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక తప్పుడు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చాలేక తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి 20 వేలు ఇస్తానని చెప్పి ఇప్పుడు దాటవేత దోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. కనీసం రైతులకు మద్దతు ధర కూడా ఇవ్వడంలేదన్నారు. దళారులకు కొమ్ము కాస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో వైసిపి పెడన నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము, ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగాల రైతు అధ్యక్షులు కడవకోల్లు నరిసింహారావు, వైసిపి నాయకులు షేక్ సలార్ దాదా, బూరగడ్డ రమేష్ నాయుడు, బొర్రా విఠల్, లంకె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ధర్నా చౌక్ నుండి కలక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు.

స్వర్ణాంధ్ర విజన్ ఆవిష్కరణ

అడుగులు వేస్తున్న మహిళలు, విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన ప్రకతి వ్యవసాయ మహిళా రైతును పలకరించారు. వినూత్న విధానాలను అనుసరిస్తూ సంపద సష్టిలో భాగస్వాములు అవుతున్న వారి స్టాళ్లను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములైన వివిధ రంగాలకు చెందిన వారు తమ మనోగతాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - 2047 ఏవీని ప్రదర్శించారు. అనంతరం స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డాక్యుమెంట్‌పై సంతకాలు చేసి, బహత్కర కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు తదితరులు పాల్గొన్నారు.

నున్న హైస్కూల్ విద్యార్థులతో సిఎం, డిప్యూటీ సిఎం మాటామంతి

'ఏమ్మా బాగున్నారా.. ఏం చదువుతున్నారు.. ఎక్కడ నుంచి వచ్చారు.." అంటూ విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా పది సూత్రాలు ఒక విజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తదితరులు పరిశీలించారు. విజన్ డాక్యుమెంట్ విడుదలకు ముందు స్టాళ్లను సందర్శించిన వారు అక్కడ పది సూత్రాలు ఒక విజన్ స్టాల్‌లో నైపుణ్యం, మానవ వనరుల అభివద్ధి స్టాళ్లలో నున్న హైస్కూల్ పదో తరగతి విద్యార్థినులు గాజుల సంధ్య, పానకాల భవ్యశ్రీతోపాటు పటమట జీడీఈటీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జ్ఞానప్రసూనతో కొద్దిసేపు వారు మాట్లాడారు. "ఎక్కడ నుంచి వచ్చారు, ఏం చదువుతున్నారు" అని ప్రశ్నించగా, తాము నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సంధ్య, భవ్యశ్రీ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలపై చంద్రబాబు వారిని ఆరా తీశారు. పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నామని, పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అందుకు ప్రతిగా సిఎం పరీక్షలంటే భయం వేయడం లేదా అని ప్రశ్నించగా, ఏమాత్రం భయంలేదని విద్యార్థినులు సమాధానం ఇచ్చారు.

ప్రకటన

మా క్లయింట్లు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజస్ తరపున మేనేజింగ్ పార్టనర్స్ 1) సూరెడ్డి వేణు తండ్రి : సూరెడ్డి వెంకటరత్నం, 2) సూరెడ్డి రామకృష్ణ, తండ్రి : సూరెడ్డి వెంకటరత్నం 3) చిడేపూడి వీరబాబు తండ్రి : చిడేపూడి వెంకటేశ్వరరావు గార్ల సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజస్ ఫర్మ్ విజయవాడ సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫర్మ్ రిజిస్ట్రేషన్ నెంబరు 41/2013 గా నమోదు కాబడిన వారి ఫర్మ్‌ను వారు ది. 8-01-2024నమూసివేయబడినదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఇట్లు
బండ్ల సాంబశివరావు,
న్యాయవాది, మ్యూజియంరోడ్డు,
గవర్నర్‌పేట, విజయవాడ-2.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప.గో.జిల్లా., ఏలూరు

M.V.O.P.No.87/2024

బిట్వీన్ :
గిరికిమొక్కుల యెహోషువ ...పిటీషనర్
And
కటారి రాజేష్ & 3 Others ...రెస్పాండెంట్సు
2వ రెస్పాండెంట్ :
కొక్కిలి గడ్డ జాన్‌బాబు, S/o.ఏసుపాదం,
బస్సు ఓనర్ బేరింగ్ నెం.AP.39-TK 5507,
R/o.8-100, కామయ్యతోపు కానూరు,
కృష్ణాజిల్లా అను వారికి నోటీసులు అమలు కొరకు ది.**27-12-2024**వ తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షము సంగతులు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మాగంటి లక్ష్మణ్ కుమార్
కె.వి.ఎస్.సోమయాజీ
ఏలూరు అడ్వకేట్స్, ఏలూరు.
తేది.13-12-2024 సెల్: 9885279889

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 699/2023
IN
O.S.No : 285/2023

వెంకంటి నాగ చంద్ర ..పిటిషనర్ / వాది

వర్సస్

పార్శ నాగ కుమారి .. రెస్పాండెంట్ / ప్రతివాది

To

రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా

పార్శ నాగ కుమారి భర్త మహేశ్వర రావు,
హిందూ, వ్యాపారం, 36 సం. లు,
డోర్ 41-26/1-57, ఆనంద భవన్ రోడ్డు,
కృష్ణలంక, విజయవాడ, కృష్ణా జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు తాలూకు బాకీ రాగోరి దావా దాఖలు చేసి అందులో I.A.NO 699/2023 లో మీకు చెందినటువంటి దావా షెడ్యూల్ ఆస్థిని జడ్జిమెంట్ కంటే ముందే అటాచ్‌మెంట్(Attachment before Judgement) కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం సదరు I.A.NO 699/2023 పిటిషన్ లో మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 28-01-2025వ తేదీ వాయిదా వున్నది.మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 11-12-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

పంచాయితీల్లో భారీగా పన్నుల బకాయిలు

• అభివృద్ధికి విఘాతం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలకు ఆదాయం లేక అభివృద్ధి కుంటుపడుతోంది. ఆయా గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పన్నులను అధికారులు సకాలంలో వసూళ్లు చేయ లేకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. అంతంత మాత్రంగా వసూళ్లు అవుతున్న పన్నులు గ్రామ పంచాయతీల పాలనలో బకాయిలు పేరుకు పోతు న్నాయి. గన్నవరం, కేసరపల్లి, బుద్ధవరం, ముస్తాబాద్ పంచాయతీల్లో అధికంగా బకాయిలు పేరుకు పోయాయి.

బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలి

గ్రామ పంచాయతీల ఆదాయం పెరగా లంటే పన్నుల వసూళ్లపై ప్రత్యేక దష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నుంచి గ్రామ పంచా యతీలకు ప్రత్యేకంగా నిధులు విడుదలయ్యే అవ లేనందున ఆయా పంచాయతీలు మనుగడ సాగించా లంటే స్థానికంగా ఉన్న వనరులను ఖజానాలో సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవటం లేదనే వాదన ఉంది. వచ్చిన డబ్బంతా ఖర్చులకు పోవడంతో అభివృద్ధి ప్రశ్నా ర్థకంగా మారింది. మండలంలో గన్నవరం, కేసరపల్లి, బుద్ధవరం, ముస్తాబాద గ్రామ పంచాయతీలు మేజర్ గా ఉన్నాయి.16 మైనర్ గ్రామ పంచాయతీలకు ఆర్థికంగా పరిపుష్టత సాధించడానికి ఇతర వనరులు లేకపోవడంతో

కేవలం ఇంటి పన్నులపైనే ఆధారపడి ఉన్నాయి.

సూరంపల్లి, చిన్న అవుటపల్లి గ్రామాల్లో పరిశ్రమలు ఉండటంతో ఆదాయం బాగా ఉంటుంది. కొత్తగా ఇంటి పన్నులు కావాల్సిన వారు గ్రామ పంచాయతీల చుట్టూ తిరిగినా పన్నులు వేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటి పన్నులు కొత్తగా వేయాలంటే అధికారుల చేతులు తడపాల్సిన పరిస్థితి ఉందని నివాసి తులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వ పాల నలో పారదర్శకత కొరవడటంతో నేడు గ్రామ పంచాయతీలు నిధులు లేక మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పేరుకుపోయిన పన్నులు మండల పరిధిలో గ్రామ పంచాయతీలకు ఇంటి పన్నుల బకాయి పేరుకుపోయాయి. 2024...25 ఆర్థిక సంవత్సరంలో బకాయిలతో కలిపి వసూళ్లు చేయాల్సిన ఇంటి పన్నులు రూ. 2,34 కోట్లు బకాయిలుగా ఉన్నాయి. సకాలంలో వసూళ్లు చేయలేక పోవడంతో ఆయా గ్రామ పంచాయితీలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నాయి. అంతంత మాత్రంగా వసూళ్లు అవుతున్న పన్నులు జీతాలకే సరిపోతున్నాయి. పన్నుల బకాయి పేరుకుపోవడానికి ప్రధాన కారణం తగినంత మంది సిబ్బంది లేకపోవడమే. గతంలో ఇంటి పన్నులు వసూలులో సిబ్బందికి టార్గెట్ అప్పగించడంతో వేగంగా వసూళ్లు చేసేవారు. ఇప్పుడు తగిన సిబ్బంది లేకపోవడంతో పరి స్థితులు తారుమారయ్యాయి. సచివాలయ సిబ్బందికి ఇతర పనులు, సర్వేలు అప్పగించడంతో పన్నుల వసూళ్లపై ఎవ్వరు దష్టి పెట్టడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు వనరులు లేక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. గ్రామపం చాయతీ పాలకులు నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. చాలినంత ఆదాయ వనరులు లేకపోతే పాలన ఎలా సాగించాలని ఆయా గ్రామ పంచాయతీల పాలకులు సతమతమవుతున్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో బకాయిగా ఉన్న పన్నుల వివరాలు పై పట్టికలో ఉన్నాయి. గన్నవరం.. కోటి రూపాయలు, కేసరపల్లి రూ. 25 లక్షలు, బుద్దవరం రూ. 24 లక్షలు, ముస్తాబాద రూ. 23లక్షలు, మిగిలిన పంచాయితీలు కోటికి పైగా బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు ఇవ్వడంతో పాటు, బకాయిల వసులపై అధికారులు దష్టిపెడితే పంచాయితీల్లో అభివృద్ధి పరుగుపెడుతుందని చెప్పాలి.

మాట్లాడుతున్న వై.నరసింహారావు

సిపిఎం కృష్ణాజిల్లా మహాసభను విజయవంతం చేయాలి

• జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణాజిల్లా 25వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15, 16,17 తేదీలలో సిపిఎం కష్ణాజిల్లా 25వ మహాసభలు చల్లపల్లి లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు చల్లపల్లిలోని అమరవీరుల స్థూపం నుండి సెంటర్ వరకు భారీ ప్రజా ప్రదర్శన జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటలకు ఏటీఎం సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. దివి తాలూకా ప్రాంతంలో చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా జరిగిన భూ పోరాటాలలో అమరులైన 41 మంది అమరవీరుల జ్ఞాపకార్థం ఆయా గ్రామాల నుండి అమరుల ప్రభలు, కళారూపాలతో ప్రదర్శనగా పార్టీ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్. పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు వై వెంకటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం కార్యదర్శి మాగంటి హరిబాబులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. 16,17 తేదీలలో స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే 200 మంది అతిథులతో సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో గత జిల్లా మహాసభల నుండి ఇప్పటివరకు సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు ప్రజా పోరాటాల పై సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన చేయాల్సిన ఉద్యమాల రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని నరసింహారావు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలని 2టౌన్ సిఐ చిన్ని నాగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక చౌదరి పేటలోని శిరీష రిహాబిటేషన్ సెంటర్‌లోని వికలాంగులకు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో భోజనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిఐ నాగప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నాలి బాలాజీ పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు భోజనం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, టిడిపి నాయకులు జబిన్, ఎస్.కె కరీముల్లా, బొగ్గరపు తిరుపతయ్య, కంతేటి హరిబాబు, జాజుల మునీంద్ర, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

భోజనాలను అందజేస్తున్న సిఐ నాగప్రసాద్

డోకిపర్రులో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలోని మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నవమ సాలకట్ల బ్రహ్మోత్స వాలు శుక్రవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధా దంపతులు, నిర్వాహకులు పి వీరా రెడ్డి, విజయ లక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభ సూచకంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులకు వేద పండితులు విశేష స్నపన తిరు మంజనం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్స వాల ప్రాధాన్యతను వేద పండితులు వివరించారు. ఉత్సవాల తొలి రోజు స్నపన తిరుమంజనం, సేనా ధిపతి ఉత్సవం, అంకు రారోపణ, వాహనం (తిరుచ్చి), పల్లకీ సేవ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఎంహెచ్ఓ గీత బాయి స్వామివారి దర్శనం చేసుకున్నారు. వారిని ఆలయ మర్యాదలతో నిర్వాహ కులు నూతన వస్త్రాలతో సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, డోకిపర్రు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఏడు కొండల వెంకటేశ్వర స్వామికి తిరుమలలో త్రైయానిక దీక్షతో దివ్యశ్రీ వైఖానస భగవ చాస్త్ర మార్గానుసారంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించి చినట్లే డోకిపర్రులో కూడా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన ఆచార్యులు శ్రీధర్

పూజలు చేస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

వివరించారు. డిసెంబర్ 16వ తేదీ వరకు ప్రతిరోజు విశేష హోమాలు, ఉత్సవాలు, ఊంజల, వాహన సేవలు బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతాయి. ఆల యంలో ధ్వజారోహణ కార్యక్రమం శనివారం ఉదయం జరుగు తుంది. అనంతరం సూర్యప్రభ వాహనం, శేషవా హనోత్సవం, సాయంత్రం ఊంజల సేవ, హంస వాహనోత్సవం, ఏకాంత సేవ నిర్వహిస్తారు.

మహిళ మృతి అనుమానాస్పద మృతి

• ఆలస్యంగా వెలుగులోకి

• దోషులను శిక్షించాలని ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ గ్రామం , జాతీయ రహదారి పక్కన ఉన్న సింధూరం అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెంబర్ 305లో మౌనిక (30) అనే వివాహిత ఈనెల 10వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మృతురాలి మౌనిక భర్త రాజా రవీందర్ వృత్తిరీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. మౌనిక రాజా రవీందర్ దంపతులకు ఆరు సంవత్సరాల పాప ఉంది. భార్య చనిపోయిన విషయాన్ని కనీసం పై అధికారులకు కూడా తెలియనీయకుండా, గుట్టు చప్పుడు కాకుండా దహన సంస్కారాలు జరిపించాడు. ఆలస్యంగ వెలుగుచూసిన సంఘటనపై శుక్రశారం ఐద్వా తాడేపల్లి పట్టణ, రూరల్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు దొంతి రెడ్డి విజయలక్ష్మి, పి గిరిజ, కారసాల స్వాతి, కొండపల్లి యశోద మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న మౌనిక మృతదేహానికి పై అధికారులకు కూడా తెలియ నియకుండా దహనం చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. వాస్తవాలను పోలీసులు వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మౌనిక హత్యలేక ఆత్మహత్య అన్న అంశాలపై పోలీసులు విచారణ చేపట్టి అసలు దోషులను శిక్షించాలని ఐద్వాగా డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రెవెన్యూ సదస్సుల ద్వారా దీర్ఘకాలికంగా వున్న భూసమస్యలను పరిష్కరించు కోవచ్చని జిల్లా సర్వేయర్ ఎం జోషిలా తెలిపారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యా లయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రజలకు భూ సమస్యలు ఉన్నయెడల అర్జీ రూపంలో తమకు అందిస్తే తక్షణం పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లోకరాజు, ఎంపీడీవో విజయసారధి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** పట్టణ, మండల పరిధిలోని రైతులందరూ రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని ఇన్చార్జి తాసిల్దార్ కూనపరెడ్డి అనిల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చోడవరం, పుల్లపాడు గ్రామ సచివాలయాల వద్ద రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుల్లో చోడవరం 8 పుల్లపాడు 11 మంది రైతుల నుంచి సేకరించారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, వీఆర్వోలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయితీ లో శుక్రవారం రెవిన్యూ సదస్సు జరిగింది.ఈ సదస్సు లో రెవిన్యూ డివిజనల్ అధికారి కె స్వాతి మాట్లాడుతూ భూములకు సంబంధించిన వివిధ రకాల రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి, డిప్యూటీ తహశీల్దార్ పి సత్యనారాయణ,గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నాగరాజు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్‌లో...

గుడ్లవల్లేరు మండలంలో...

డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 5వ వార్డులో గతంలో రూ.4 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ కొంత భాగం పాక్షికంగా దెబ్బతిన్నట్లు వైసిపి పట్టణ అధ్యక్షులు, 5వ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ తెలిపారు. ఈ విషయాన్ని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో లిఖిత పూర్వకంగా పాక్షికంగా దెబ్బతిన్న డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కోరారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులను శుక్రవారం మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు వట్టెం మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ కరీముల్లా, మున్సిపల్ ఏఈ ఈ అహ్మద్, 2వ వార్డు సచివాలయం సెక్రటరీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మధుబాబుకు నివాళులర్పిస్తున్నమొండితోక జగన్మోహన్‌రావు

సూపర్ బజార్ ఛైర్మన్ మధుబాబు మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు క్వాలిటీ పూజ స్టోర్స్ అధినేత వైసిపి నాయకుడు సూపర్ బజార్ ఛైర్మన్ సముద్రాల మధుబాబు(62) శుక్రవారం మృతి చెందారు. మధుకు భార్య పిల్లలు వున్నారు. గత కొన్ని నెలలుగా సముద్రాల మధు అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు, కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ విచారణ వ్యక్తం చేస్తూ మధు మృతదేహానికి పూలమాలలు వేసి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

స్వర్ణాంధ్ర - 2047 సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర - 2047 కు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి ప్రజలు తరలి వెళుతున్న వాహనాలు (బస్సు) వాహనాలకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావ, అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సిబ్బందికి సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి సైబర్ నేరగాళ్లు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కష్టమర్లను భయభ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రేమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆపరాధ రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవలి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. గురువారం ఒక వ్యక్తి కంగారుగా ప్రజాశక్తి నగర్ బ్రాంచ్, ఎస్. బి. ఐ బ్యాంకు కు వెళ్లి తన సేవింగ్స్ ఖాతా నుండి డబ్బులను వేరొకరి కరెంటు అకౌంట్ కు తరలించాలని బ్యాంకు అధికారులను కోరగా వారు వెంటనే సదరు బ్రాంచ్ సిబ్బంది పిచయ్య అనుమానం వచ్చి సదరు వ్యక్తిని కూర్చొ పెట్టి బ్యాంకు మేనేజర్ అయిన రమేశ్వర్‌కు విషయం తెలియజేయగా వారు సదరు వ్యక్తికి పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నలను చదివి వినిపించగా వెంటనే సదరు వ్యక్తి మోసపోతున్నాను అని గ్రహించి తన అకౌంట్ ను బ్లాక్ చేసుకుని సైబర్ క్రైమ్ పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బ్యాంకు అధికారులు సత్వరమే స్పందించి ఒక నేరం జరుగకుండా చేసిన ప్రజాశక్తి నగర్ బ్రాంచ్ మేనేజర్ రమేశ్వర్‌ను, బ్యాంకు సిబ్బంది పిచ్చయ్యను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సత్కరించి అభినందనలు తెలిపారు.

నేడు, రేపు ఎపి జెన్ కో డిపార్ట్‌మెంట్ పరీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఎపి జెన్‌కో శిక్షణా సంస్థ పర్యవేక్షణలో పదోన్నతి కోసం నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు డిసెంబరు 14, 15న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు (102 ఇంజనీరింగ్ సిబ్బందికి), మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు (136 గణాంక విభాగ సిబ్బందికి) ఎపి జెన్‌కో, ఎపి ట్రాన్స్‌కో, ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీ ఈపీడీసీఎల్‌లలో పనిచేసే ఎలక్ట్రికల్, మెకానికల్, టెలికాం, సివిల్ విభాగాలకు సంబంధించిన జేఈ, ఏఈ, ఏఈఈలకు, గణాంక సిబ్బందికి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇ.ఎస్.సి.ఐ.), హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి వారి వాహనాలను శిక్షణా కేంద్రం ఎదురుగా ఉన్న డిఏవి పబ్లిక్ స్కూల్లోనూ, పక్కనే ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాత్రమే ఉంచి నిర్దేశించిన సమయానికి అర్ధగంట ముందు హాల్ టికెట్, అభ్యర్థిత్వాన్ని రుజువు చేసుకునే గుర్తింపు కార్డుతో (ఐ డి) హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు వివిధ విద్యుత్ సంస్థలకు సంబంధించిన ఉన్నతాధికారులు, ఏపీ జెన్కో రక్షణ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, శిక్షణ సంస్థ సిబ్బంది, కాంట్రాక్టర్ కార్మికులు సహకారంతో జరుగుతున్నాయని చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ తెలియజేశారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో చివరి రోజు ప్రత్యేక కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకష్ణమమాచార్యులు చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, భక్తులు పాల్గొన్నారు. మంగొల్లు వారిచే ఏకాహం నిర్వహించడం జరిగిందని ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి ఎంకేటిఎన్ వరప్రసాద్ తెలిపారు.

నేటి వినియోగదారుల ఎన్నికలపై అధికారుల సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నికల పదవులకు ఎంపిక ఎన్నికల నిమిత్తం మండల పరిషత్ అభివద్ధి అధికారి జి.నితిన్ సమావేశం నిర్వహించారు. మండలంలోని బూదవాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నికల అధికారులతో సమవేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చి పలు అంశాలపై చర్చించారు.

సైకిల్ స్టాండ్ నిర్మాణానికి దాత వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విరాళం అందించారు. పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మాజీ మేనేజర్ పసుమర్తి వెంకటేశ్వరరావు శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రూ.10వేలు విరాళం చెక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీలక్ష్మి చేతికి అందజేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న సైకిల్ షెడ్ నిర్మా ణానికి పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యా ర్థులు, పట్టణ ప్రముఖులు, దాతలు ముందుకు రావాలని ఎస్ఎంసి ఛైర్మన్ వెంపాటి అబ్రహాం మణిరత్నం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్మినేని రాజేష్ ఖన్నా, పాఠశాల సీనియర్ ఉపాధ్యా యులు శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో తొర్లికొండ నాగచైతన్య జ్ఞాపకార్థం ఆమె తండ్రి వెంకట్‌రావు వికలాంగులకు రెండు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మందడపు సీతారామయ్య, కార్యదర్శి కె.లక్ష్మీకాంత్, కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, ఆర్ఎల్.నరసింహారావు, మారం సత్య నారాయణ, మారం అమరయ్య, తుటారి కృష్ణ, యరగొర్ల లక్ష్మణరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గోపు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు. పేద విద్యార్థులకు వికలాంగులకు తమ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మేడం తాలూకా.. ఎక్కడైనా ఆక్రమించుకుంటాం !!

నందిగామలో రాత్రివేళలలో ఆక్రమణలకు పాల్పడుతున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో చందర్లపాడు వెళ్ళే రోడ్‌లో రాత్రి వేళలో డిబిఎస్ (లక్ష్మీ విలాస్) బ్రాంచ్ ముందు ప్రభుత్వ స్థలాలను కొంతమంది అక్రమార్కులు ఆక్రమించుకుని శాశ్వత దుకాణాలు వేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ ముడుపులిస్తే ఎక్కడైనా ఎవరైనా ఆక్రమించుకోవచ్చని ప్రజల నుండి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్లు వెడల్పు చేసింది ఆక్రమణలకేనా అంటూ జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో ఆక్రమణలు ఎక్కువవుతున్నా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నందిగామ కోర్టు రోడ్డు లో విచ్చలవిడిగా ఆక్రమణలు పెరిగి పోతున్నాయి. దుకాణాలు పెట్టిన వారిని అడిగితే ఎమ్మెల్యేగారి తాలూకా అంటూ సమాధానం చెబుతున్నారు. ఇందులో ఎమ్మెల్యే అనుమతులు ఉన్నాయా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం చందర్లపాడు రోడ్డు, కోర్టు రోడ్డు లో ఆక్రమణలు కమిషనర్ రమణ బాబు తొలగించారు.

ఆక్రమణలు తక్షణమే తొలగిస్తాం... కమిషనర్ ఇవి రమణ బాబు

నందిగామ మున్సిపాలిటీ పరిదిలో ఎలాంటి ఆక్రమణలు వున్న బుల్ డోజరుతో తొలగిస్తామని నందిగామ మున్సిపాలిటీ కమిషనర్ ఇవి రమణ బాబు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా మరేతర రాజకీయ పలుకుబడి వున్న ఆక్రమణలు తక్షణమే తొలగిస్తామని ఆక్రమణదారులను హెచ్చరించారు. నందిగామ చందర్లపాడు బస్టాండ్ నుండి లక్ష్మీ విలాస్ బ్యాంకు పై వరకు వున్న తక్షణమే తొలగిస్తామని ఆక్రమణదారులను హెచ్చరించారు. ముఖ్యంగా లక్ష్మీ విలాస్ బ్యాంకు పక్కనే సిపిఎం దిమ్మ తొలగించి ఆ క్రమంగా పకడ్బందీగా కడుతున్న షాపులను యుద్ధప్రాతిక న తొలగిస్తామని ఆక్రమణదారులను హెచ్చరించారు. నందిగామ ఎంఎల్ఎ ఆఫీసు రోడ్డు లో నిత్యము విఐపిలు తిరిగే ప్రాంతం కావటం తో రద్దీగా వుంటుందని, మంత్రులు, ముఖ్యమంత్రి వచ్చే పోయే రద్దీ ఏరియా కావటంతో తక్షణమే ఎంఎల్ఎ గారి ఇంటి మూల మలుపు లో ఉన్న ఆక్రమణలు తక్షణమే తొలగిస్తామని ఆక్రమణదారులను హెచ్చరించారు.

కార్మికులు, రైతులకు అండగా ఎర్రజెండా

- ధాన్యం మద్దతు ధరలు, కనీస వేతనాల సమస్యలపై ఆందోళనలు
- బుడమేరు ముంపు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు
- రేపటి నుంచి చల్లపల్లిలో సిపిఎం కృష్ణా జిల్లా 25వ మహాసభలు

సిపిఎం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్)

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : స్కీం వర్కర్లు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారానికి, ప్రజలపై అధిక భారాలు మోపే పాలకులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) విస్తృత పోరాటాలు చేస్తోంది. రైతు, కౌలు రైతు, కార్మికుల గొంతుగా నిలుస్తోంది. వరద ముంపు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిం చింది. ఈ నెల 15వ తేదీ (ఆదివారం) నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభలు చల్లపల్లిలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గత మహాసభల నుంచి ఈ మూడేళ్ల కాలంలో జిల్లాలో సిపిఎం అండగా సాగిన ఆందోళనలు, పోరాటాలను మననం చేసుకుందాం.

బాపులపాడు మండలం మల్లవల్లిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని, నాగాయలంక, చల్లపల్లి, కోడూరు, చల్లపల్లి తదితర ప్రాంతాల్లోని ఈనాం భూముల సమస్య, ఉంగు టూరు మండలం ఎలుకపాడులో ఎస్సైన్డ్ భూముల సమస్య పరిష్కరించాలని, బుడమేరు తవ్వకాల్లో అస్సైన్డ్ భూములు కోల్పయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, నందివాడ మండలం ఇలపర్రులో భూములను పేదలకు పంపిణీ చేయాలని జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలు పరిష్కరిం చాలని, ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులు ఆందోళనలు నిర్వహించారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ, ఆశలు ఆందోళనలు నిర్వహించారు. అంగన్‌వాడీలకు మద్ద తుగా బందరు మూడు స్తంబాల సెంటర్‌లో, ఆశాలకు మద్దతుగా రేవతి సెంటర్ వద్ద జరిగిన రాస్తారోకోల్లో సిపిఎం నేతలను పోలీసులు అరెస్టు చేశారు. వెల్ఫేర్ బోర్డును పునరుద్దరించాలని, క్లయి మ్‌లు పరిష్కరిం చాలని భవన నిర్మాణ కార్మికులు, కూలి రేట్లు పెంచాలని ఎస్‌డబ్ల్యూసి హమాలీలు, బజారు ముఠా కార్మికులు పోరా టాలు నిర్వహించారు.

ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని, ధాన్యం సేకరణ నగదు చెల్లించాలని, ప్రకృతి వైపరీత్యాల్లో పంట నష్టపరిహారం రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని, కాలువలు, సాగు నీటి సమస్య పరిష్కారానికి రైతుల ఆందోళనలు సాగాయి. సిసిఆర్‌సి చట్టం సవరించి భూ యజమాని అంగీ కార ంతో పనిలేకుండా వాస్తవ సాగుదారులను గుర్తించి కౌలు రైతులకు క్రాప్ కల్టివేషన్ కార్డులు (సిసిఆర్‌సి)లు ఇవ్వా లని , కౌలు రైతులందరికి పంట రుణాలు ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాల్లో పంట నష్టపోయిన కౌలు రైతులకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీపై విత్తనాలు అందించాలని తదితర సమస్యలపై కౌలు రైతులు ఆందోళనలు నిర్వహిం చారు. ఇలా రైతులు, కౌలు రైతులు, కార్మికులు, స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై సాగిన పోరాటాలకు సిపిఎం అండగా నిలిచింది.

భువనేశ్వరీ పీఠాన్ని సందర్శించిన వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-గన్నవరం : కుటుంబాలు శక్తిమంతం కావటం ద్వారా సమాజం, తద్వారా దేశం శక్తిమంతం అవుతాయని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి శివారు దుర్గాపురంలోని భువనేశ్వరి పీఠాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ముప్పవరపు ఫౌండేషన్ నుంచి 5 లక్షల విరాళాన్ని ఆశ్రమం అభివద్ధికి ప్రకటించారు. ప్రస్తుత సమాజంలో పాశ్చాత్య అనుకరణ, భోగలాలస పెరుగుతోందని, ఫలితంగా అశాంతి నెలకుంటోందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితి నుంచి బయట పడి చక్కని సమాజం సాధ్యం కావాలంటే ధార్మిక జీవనం అవసరమని, అందు కోసం శ్రీ భువనేశ్వరి పీఠం వంటి ఆశ్రమాలు తోడ్పడతాయని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిన భారతదేశం, ప్రస్తుతం అభివద్ధి మార్గంలో పయనిస్తోంది, ఇదే చొరవను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకుని దేశ గౌరవాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ బారిన పడడం, దగ్గరి మార్గాల్లో డబ్బు సంపాదించే ప్రయత్నంలో ఆత్మహత్యలు చేసుకోవటం వంటి వార్తల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ధార్మిక జీవనం మంచి ఆలోచనలకు, తద్వారా చక్కని సమాజానికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు.

నేటి నుంచి పైడమ్మ ఉత్సవాలు

- 11 రోజులపాటు జాతర
- ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-పెడన: కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి గా పిలవబడే పైడమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ తల్లి ఉత్సవాలు 11 రోజులు పాటు జరుగు తాయి. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. శనివారం ఉదయం అమ్మవారు బందరు నుంచి ఊరేగింపుగా బయలుదేరి పెడనలోని కాపుల వీధి రామాలయానికి చేరుకుంటారు. ఆదివారం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో అక్కడ నుంచి మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో 11 సిడిబండ్ల కట్టి అంగరంగ వైభవంగా అమ్మవారిని ఆలయానికి తీసుకుని వస్తారు. ఈ ఉత్సవాలకు నిత్యం వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఇప్పటికే దేవాదాయ ధర్మదాయ శాఖ ఆలయ ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహన్‌రావు పలు శాఖల అధికారులతో చర్చలు జరిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది ఉత్సవాలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. అంతేకాకుండా ఈనెల 23వ తేదీ సోమవారం రాత్రి అమ్మవారిని ఆలయం వెనుక ఉన్న చెరువులో తేప్పోత్సవం నిర్వహిస్తున్నారు. అలాగే 24వ తేదీన మంగళవారం అమ్మవారిని రాత్రి గ్రామ ఊరేగింపుకు మంగళ వాయిద్యాలతో, విద్యుత్ దీపాలంకరణ వంటి ఏర్పాట్లు కూడా మోహన్ రావు ఏర్పాటు చేశామని చెప్పారు. అంతేకాకుండా 25వ తేదీ బుధవారం ఉయ్యాల సేవ జనవరి ఐదో తేదీన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలకు కావలసిన అన్ని సౌకర్యాలు భక్తులకు కల్పించేందుకు సర్వ సిద్ధం చేశామని మోహన్ రావు పేర్కొన్నారు.

విద్యుత్ కాంతుల్లో పైడమ్మ ఆలయం

ఠాగూర్ ఆశయ సాధనకు కృషి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : మండవ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, కళ్ళం వెంకటేశ్వరరావు తెలిపారు. గన్నవరం లోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలు ప్రాంగ ణంలో దావాజీగూడెం విద్యానగర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ శ్రీరామ కృష్ణ ప్రసాద్ సహకారంతో ఆయన తండ్రి మండవ రవీంద్ర నాథ్ ఠాగూర్ జ్ఞాప కార్థం ఏర్పాటు చేసిన మంచినీటి బోర్‌వెల్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ.. పేదల సమస్యలపై పనిచేసే పార్టీ సిపిఎం అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చేస్తుందన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం పనిచేస్తున్న ఎర్ర జెండాకు ఓ విశిష్టత ఉందన్నారు. అటువంటి పార్టీలో పనిచేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ భౌతికంగా లేకపోయినా జనం హృదయాల్లో జీవించే ఉంటారని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు పునరంకితం అవుతామన్నారు.

దాత శ్రీ రామకష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. తన తండ్రి ఠాగూర్ ఎర్రజెండా పార్టీలో పనిచేశారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోటమర్రి నాగ బ్రహ్మాచారి, సూరగాని సాంబశివరావు, కల్లం రాంబాబు, మరియదాసు, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, షేక్ మహమ్మద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డోకిపర్రుకు చంద్రబాబు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర దేవస్థాన వ్యవస్థాపకులు, మేఘ ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత పురిటిపాటి కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విచ్చేయుచున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సబ్సిడీపై మినుము విత్తనాలు

ప్రజాశక్తి మోపిదేవి : మండల పరిధిలోని రైతులు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీపై మినుము విత్తనాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారిని హెప్సిబారాణి పేర్కొన్నారు. రైతు తమతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పొలం పాస్బుక్ జిరాక్స్ తీసుకెళ్లి ఎకరానికి 20 కేజీలు చొప్పున తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వ సబ్సిడీ పోను రైతు కేజీకి 98 రూపాయలు చెల్లించాలని సూచించారు.

ఉషారామ అధ్యాపకుడికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలం లోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రొఫెసర్ కే.నరేష్‌కు పిహెచ్‌డి అందుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, అనంత పురం నుండి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా లభించడం అభినందనీయం అని ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నలజీ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అన్నారు. శుక్రవారం రాంభ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ "డబుల్ ఫీడ్ ఇండక్షన్ జనరేటర్ ఆధారిత విండ్ పవర్ యూనిట్ కోసం మల్టీమోడ్ డ్రూప్ కంట్రోల్ విశ్లేషణ, ప్రభావం" పై చేసిన పరిశోధనకు గాను నరేష్‌కు ఈ ఘనత లభించిందన్నారు. ఈ సందర్భంగా ఉషా రామ యాజమాన్యం, ప్రిన్సిపాల్, సిబ్బంది కే. నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సవాల్లో డీజేలు నిషేధం : డిఎస్‌పి

ప్రజాశక్తి పెడన : పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ తల్లి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవని బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బ్రహ్మ పురంలో ఉన్న దేవాంగ కళ్యాణ మందిరంలో ఆలయ ఈవో తిక్కి శెట్టి వీర వెంకట మోహన్ రావు పైడమ్మ తల్లి ఉత్సవాలకు సంబంధించిన పలు శాఖల అధికారులతో పాటు శాంతి సంఘం, పట్టణ ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సుభాన్ మాట్లాడుతూ గత రెండు నెలల వరకు పట్టణంలో జరుగుతున్న కొన్ని అవాంఛనీయ సంఘట నలకు దృష్టిలో ఉంచుకొని డీజేలకు అనుమతులు రద్దు చేశా మన్నారు. అమ్మవారి సిడిబండ్లతో పాటు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, వంటి పలు సాంస్కతిక కార్యక్రమాలతో మాత్రమే ఊరేగింపులు జరగాలన్నారు. గతంలో డి జె ల వల్లే పట్టణంలో పలు ఘర్షణలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, ఇన్చార్జి తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి సుభాన్

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జగ్గయ్యపేట మైనారిటీ నాయకులు షేక్ సత్తార్ కార్యాలయంలో గురువారం రాత్రి జనసేన యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో 'సెమి-క్రిస్టమస్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి వ్యక్తి పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆ గ్రామానికి చెందిన దారెల్లి చిరంజీవి పాఠశాలకు 10 కుర్చీలను ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పూర్వ విద్యార్థి, విద్యార్థి, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధి చెందినప్పుడే విద్యాభివృద్ధి చెందుతుందని అన్నారు అభివృద్ధితో గ్రామ అభివృద్ధి కాకుండా వారి కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాల తోడ్పడాలని కోరారు. మన గ్రామంలో హైస్కూల్లో ఒక 10 కుర్చీలను బహుమానంగా ప్రకటించిన దారెల్లి చిరంజీవినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిరంజీవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మన స్కూలుకు ఎటువంటి సహాయం కావాలన్నా తప్పకుండా చేస్తామని మాట ఇచ్చారు.

'మా కష్టంతో జేబులు నింపుకుంటున్నారు'

ప్రజాశక్తి - నందిగామ : కాంట్రాక్టు ఏజెన్సీలు కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నాయని నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావుకు ఆస్పత్రి సెక్యూరిటీ కార్మికులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నందిగామ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో సెక్యూరిటీగా విధులు నిర్వహించేవారు తమకు న్యాయం చేయాలంటూ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిశారు. హాస్పటల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ సౌమ్య దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ఏరియా హాస్పిటల్ సెక్యూరిటీలందరికీ తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

అధికారికి వినతిపత్రం అందజేస్తున్నసెక్యూరిటీ కార్మికులు

కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇరు వర్గాలు రాజీ పడటం వలన ఇద్దరూ గెలుస్తారని సమయం వధా కాకుండా ఉంటుందని ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కొరుకొప్పుల శ్రావణి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మైలభక్తుల శోభారాణి అన్నారు. మండల లీగల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో శనివారం జరిగే లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు వారి ఆధ్వర్యంలో ప్రతి వంద రోజులకు జరిగే లోక్ అదాలత్ జయవంతం చేయాలని అన్నారు. కేసులో రాజీ పడటం వలన ఇద్దరు స్నేహపూర్వకంగా కలిసి ఉంటారన్నారు. కోర్టులో కేసు వలన తీర్పు వచ్చేంతవరకు ఉంటే ఒక్కరే గెలుస్తారని. అదే రాజి అయితే ఇద్దరూ గెలుస్తారని అన్నారు. మధ్యవర్తుల ద్వారా కేసును రాజీ పడేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ఒకరిపై ఒకరు పోటీ తత్వంతో కోర్టు చుట్టూ తిరిగితే సమయం వృథా అవ్వటమే కాకుండా ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. ఈ

మాట్లాడుతున్న శోభారాణి

కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ దామాల సంతోష్, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది టి ఎల్ నరసింహారావు, న్యాయవాదులు కె.శ్రీనివాసరావు, బూడిద నరసింహారావు, పి.జగ్జీవన్ రావ్, బొడ్డు శ్రీధర్, మాతంగి నరేష్, జుజ్జువరపు అశోక్, మహంతి, పల్లపు రవికుమార్, కరిశ రత్నబాబు, అంకమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా జుజ్జూరు రోడ్డు పనులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల నుండి జుజ్జూరు వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డుకు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. స్తానిక నెహ్రూ సెంటర్ నుండి భావనా థియేటర్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గడచిన 5 సంవత్సరాలుగా ఈ రోడ్డు తాత్కాలిక మరమ్మత్తులు మినహా పూర్తిస్తాయిలో నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఈ రోడ్డుకు అడూగడుగునా పెద్ద పెద్ద గుంతలు పడి , రోడ్డుపై ప్లయాణించే వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో ఈ రోడ్డుపై ప్రయాణం నరకయాతన పడ్డారు. గుంతలు పడటంతో పాటు రోడ్డుకు ఇరు వైపులా ఆక్రమణలకు గురి కావటం, డ్రైనేజీ సరిగా లేకపోవటం వల్ల రోడ్డు పల్లమై వరద ప్లవహించింది. ఆంధ్ర - తెలంగాణా కలిపే అంతర్రాష్ట్ర రహదారి కావటం, విద్యాలయాలు ఇటువైపే ఉండటంతో రద్దీ ఎక్కువగా ఉండేది. ప్రథిరోజు వేలాది వాహనాలు నడుస్తాయి. ఇలాంటి ప్రాధాన్యత గల ఈ రోడ్డు నిర్మాణానికి సరిపడా నిదులు మంజూరుకాకపోవటంతో 5 ఏళ్లుగా తాత్కాలిక మరమ్మత్తులకే పరిమితమైంది. ఎట్టకేలకు కూటమి ప్రభుతంలో ఈ రోడ్డు నిర్మాణానికి 65 లక్షలు మంజూరయ్యాయి.

రోడ్డుపై ఉన్న మట్టిని లూజు తారును పొక్లెయిన్ ద్వారా తవ్వుతున్నారు. అయితే రోడ్డుకు ఇరు పక్కలా డ్రైనేజి లో నీరు పారుదల అయ్యేలా, వర్షం నీరు రోడ్డు పై నిలబడకుండా, డ్రైనేజీ లోకి వెల్లేటట్లు చేసి టెక్నికల్ గా రోడ్డు నిర్మాణం చేస్థేనే , పదికాలాలపాటు రోడ్డు ధ్వంసం కాకుండా ఉంటుందని పలువురు అంటున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీవాహిణి కళాశాలలో ఫిట్ ఇండియా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : యువత అంతా ఆరోగ్యపరమైన, కండరపుష్టిని కలిగి శారీరక శ్రమ క్రీడలు ఆడడం ద్వారా ఫిట్నెస్ కలిగి ఉంటారని శ్రీవాహిణి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం జిల్లా, శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు శుక్రవారం తిరువూరులో జరిగాయి. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షటిల్ పోటీల్లో విద్యార్థులు పోటాపోటీగా తలపడ్డారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్ర బాబు, కరెస్పాండెంట్ పొట్రు నాగేశ్వరరావు, ఎఒ ఎం.కిషోర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్

వి.ప్రసాద్, కళాశాల పిడి బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా అన్నెపాగ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లాలోని న్యాయవాదుల సంఘాలు ఉమ్మడి కార్యాచరణ నిమిత్తం ఫెడరేషన్‌గా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సెక్రటరీకి న్యాయ వాదుల సమ స్యలపై వినతి పత్రం సమర్పించి వాటిపై సత్వర పరిష్కారం చూపమని కోరారు. కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులుగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోరగడ్డ అశోక్ కుమార్, కార్యదర్శిగా బెజవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరిగెల శివరామ ప్రసాద్ రాజా, ఉపాధ్యక్షులుగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావును నియమించ డంపై న్యాయవాదులందరూ హర్షించారు.

చీరలు పంపిణీచేస్తున్న దృశ్యం

చీరలు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో జుజ్జూరు గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో సూపరిటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ మంగళపుడి వెంకటేశ్వరరావు మహబూబాబాద్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మంగళపూడి విజయనిర్మల దంపతులు పేద మహిళలకు 125 మందికి చీరలు పంపిణీ చేశారు. ఇద్దరు ఇతర రాష్ట్రాల్లో స్థిరపడటంతో స్వగ్రామైన జుజ్జూరు గ్రామంలో మంగళపొడి మొక్కంటి సత్యవతి జ్ఞాపకార్థంగా అందజేశారు.

జిందాల్ లిమిటెడ్ మిలాప్ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఉక్కు ఉత్పత్తుల తయారీలో ఒకటైన జిందాల్ లిమిటెడ్ వారు విజయవాడలో కంపెనీ రిటైలర్ 'మిలాప్' సమావేశం శుక్ర వారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిందాల్ న్యూకోలర్ం పూత వేసిన ప్రీమియం శ్రేణిని షీట్లను విడుదల చేస్తున్నట్లు కంపెనీ సేల్స్ హెడ్ రాజీవ్ శుక్లా తెలిపారు. ఈ సమావేశంలో నవీన్ వల్లం (స్టేట్ హెడ్) పాల్గొ న్నారు. కంపెనీ అధీకృత పంపిణీ దారు రూఫింగ్‌తో కలిసి 'ఈ మిలాప్' సమావేశం నిర్వహించారు వివిధ ప్రాంతం నుండి సుమారు 85 మంది రిటైలర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ బ్రాండ్ వ్యాన్‌ను ఈ సందర్భంగా రాజీవ్ శుక్లా ఫ్లాగ్ ఆఫ్ చేశారు.

షీట్‌ను విడుదల చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

టొయోటా కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ వెహికల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'సెడాన్ టు ది కోర్'గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఆవిష్కరించిందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మసక రాజు తెలిపారు. నగరంలోని కంపెనీ డీలర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉంది అని తెలిపారు.. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్, ఇంటీరియర్లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుందన్నారు. ఇది 3,200 ఆర్‌పిఎం వద్ద 221 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్‌గా నియంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడిన ఈ వాహనం మృదువైన, డైనమిక్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

ఎన్నికల మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో శనివారం జరిగే నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌ను శు క్రవారం పంపిణీ చేశారు. తహశీల్దారు కార్యాలయంలో 48 ప్రాదేశిక నియోజకవర్గాల, మైనర్ 132 ప్రాదేశిక నియోజకవర్గం మొత్తం 180 ప్రాదేశిక నియోజకవర్గాలకు పంపిణీ చేసినట్లు తహశీల్దారు జె.సుశీలదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, జూనియర్ సహాయకులు వెంకటేష్ బాబు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మరో తుపాన్‌తో

రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : వరుస తుపాన్లతో గన్నవరం నియోజకవర్గంలో రైతులు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వీచిన ఈదురు గాలులకు వేల ఎకరాల్లో కోతకొచ్చిన వరి పంట నేల వాలింది. వారం రోజులుగా ఎండ కాస్తుండడంతో రైతులు యంత్రాలతో పంట కోయించి కల్లాల్లో, రహదారులపై ధాన్యం ఆర బెడుతున్నారు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గురువారం ఆకాశం మేఘావతమైంది. చలితో కూడిన ఈదురు గాలులు వీయడంతో చేతికి అందొచ్చిన వరి పంట నేలవాలిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్ష సూచనతో మూడ్రోజుల వరకు వరి కోతలు, నూర్పి డీలు చేయరాదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. నేలవాలిన పైరు కోయా లన్నా, యంత్రాలతో నూర్పిడి చేయాలన్నా ఎకరాకు అదనంగా రూ. రెండు నుంచి రూ.నాలుగు వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఇంతవరకూ ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టు బడి పెట్టామని రైతులు వాపోతున్నారు. గన్నవరం మండలంలో ఈదురు గాలులకు పంట పూర్తిగా నేలవాలింది. మండలంలో 17,500 ఎకరాల్లో వరిసాగు చేశారు. పంట కోత దశలో వాన పడడంతో నీరు బయటకు వెళ్లే మార్గంలేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

మరో వైపు ధాన్యంలో తేమ శాతంలో తేడాలు, గోనె సంచులు, రవాణాలో ఇబ్బందులు పడిన రైతులు ఇపుడు హమాలీల కొరతతో అవస్థలపాలవుతున్నారు. ధాన్యం బస్తాలకు నింపి లారీలకు ఎత్తాల్సి ఉంది. వాతావరణం అనుకూలించడంతో తేమ శాతం నిర్ధారిత 17 కంటే రెండు మూడు పాయింట్లు తక్కువగానే ఉంది. హమాలీలు రాక ఎక్కడి దాన్యం అక్కడే నిలిచిపోతోంది. వారం రోజులుగా కల్లాలు, రహదారులపై పడి గాపులు పడుతుంటే పట్టించుకునేవారు కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగ మంచుతో తేమ శాతం అధికమవు తుందని రాత్రి సమయాల్లో పరదాలు కప్పుతున్నామని చెప్పారు. ఖర్చులు పెరగడంతో పాటు దాన్యం తూకంలో తరుగుదల ఏర్పడుతుందని వాపో యారు. 17 శాతం కంటే ఎక్కువ ఉంటే బరువును తగ్గించినట్లుగానే, అంతకు లోపు ఉన్న ధాన్యానికి అదనంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే పరిస్థితి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో నెలకొందని రైతులు చెబుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గుడివాడ : శనివారం గుడివాడ పట్టణ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుం దని విద్యుత్ ఎగ్జక్యూటివ్ ఇంజనీర్ జి.బి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధి లోని మేదర బజార్, నెహ్రూచౌక్, పాత మున్సిపల్ కార్యాలయం, భాస్కర్ థియేటర్ రోడ్డు, సత్యనారాయణపురం, వాణి సదన్ ప్రాంతాలలో శనివారం ఉదయం 8 గంటల నుండి 1గంట వరకు, విద్యుత్ లైన్ల, సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని, వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానానికి దత్తత దేవస్థానం అయిన రెడ్డిపాలెంలో ఉన్న అభయాం జనేయ స్వామివారి దేవస్థానంలో శుక్రవారం మార్గశిర శుద్ధ త్రయోదశి హనుమద్వ్రతాల సందర్భంగా గణపతి పూజ, మండపార్చన శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామత అభిషేకం, సహస్ర నాగవళి (తమలపాకులు)లతో దళార్చన నిర్వహించారు. రెడ్డిపాలెం పరిసర గ్రామాల నుండి అనేకమంది మహిళలు, భక్తులు పూజా వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు..

స్టడీ టూర్‌తో పరిజ్ఞానం, పరిశ్రమ నైపుణ్యం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : స్టడీ టూర్‌లో మెళకువలను పెంపొందిం చుకోవచ్చునని జువాలజీ, ఆక్వా కల్చర్ విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరత్నమ్మ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ విద్యార్థులు స్టడీ టూర్‌ను పూర్తి చేసుకున్నారు. విద్యార్థులు అత్యాధునిక ఆక్వా కల్చర్ పద్ధతులను పరిశోధించడానికి ఇటువంటి స్టడీ టూర్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆచార్య సుమంత్ కుమార్, అధ్యాపకులు ప్రొఫెసర్ పీవీ కృష్ణ, ఎం.జగదీష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని పెంపొందించేందుకు.. దీని ద్వారా విద్య పరిజ్ఞానాన్ని, పరిశ్రమ నైపుణ్యంతో అనుసంధానం చేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. చీరాల మండలంలోని వాడరేవులో ఉన్న దత్తాత్రేయ రొయ్యల హేచరిని విద్యార్థులు సందర్శించి రొయ్యల పెంపకానికి సరైన నీటి నాణ్యత నిర్ధారించే అధునాతన వాటర్ వడపోత ప్రక్రియను పరిశీలించారు. పెద్దగంజాంలోని మున్నంగి ఆక్వా ఫామ్స్‌లో రొయ్యల పెంపకం, చెరువు తయారీ నుంచి కోత వరకు నీటి నిర్వహణ, వ్యాధుల నివారణ, సమర్థవంతమైన దాణా వినియోగంతో చేపల ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుంది? తదితర అంశాలపై అవగాహనను పెంచుకున్నారు. పిట్టు వారి పాలెంలోని రాయల్ మెరైన్ ఫీడ్ మిల్లులో సాంకేతిక నిపుణుల ద్వారా చేపల్లో ముడి పదార్థాల సోర్సింగ్, పోషక సమతుల్య, ఆక్వా ఫీడ్ ఉత్పత్తిలోని పలు దశలను వివరించారు.

సామాజిక పింఛను పునరుద్ధరించాలని ధర్నా

- సిఆర్‌డిఎ అధికారులకు కార్మికుల వినతి

తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని సిఆర్‌డిఎ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు, స్కీం వర్కర్లకు నిలిపివేసిన సామాజిక పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నిలిపివేసిన అమరావతి సామాజిక పింఛను పునరుద్ధరించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు, స్కీం వర్కర్లు స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. రాజధానిలోని 29 గ్రామాల నుండి పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు హౌస్‌కీపింగ్ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం రవి, భాగ్యరాజు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాజధాని లోని కార్మికులు, స్కీం వర్కర్లపై కక్ష గట్టి సామాజిక పెన్షన్ ను నిలిపివేయడంతో ఇప్పటివరకు ఒక్కొక్క కార్మికుడు సుమారుగా రూ 1,50,000లు నష్టపోయారని అన్నారు. అంతకుముందు అధికారంలోఉన్న టిడిపి ప్రభుత్వం రాజధాని లోని సీఆర్డీఏ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ, స్కీం వర్కర్లకి సామాజిక పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వగా, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టగానే కార్మికులకు , స్కీం వర్కర్లకు ఇచ్చే సామాజిక పెన్షన్ నిలిపివేసి వారి పొట్టలు కొట్టిందని విమర్శించారు. సిఐటియు యూనియన్‌గా పలుమార్లు అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు అర్జీలు అందజేసి నిలిపివేసిన పెన్షన్ పునరుద్ధరిం చాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇచ్చిన అర్జీలు అన్ని బుట్ట దాఖలు చేయడం తప్ప, పెన్షన్ పునరుద్ధరిం చేందుకు గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. దీనితో కార్మికులు వేతనాలు సరిపోక, పెన్షన్ రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ కు, తాడికొండ శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ కు పెన్షన్ పునర్ధరించమని కోరుతూ అర్జీలు అందజేశామని వారు కార్మికుల పెన్షన్ పునరుద్ధరించేందుకు సానుకూలంగా స్పంది ంచారని అన్నారు. ప్రజా ప్రతినిధుల స్పందన మేరకు అధికారులు వెంటనే కదిలి రాజధాని లోని సిఆర్‌డిఏ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల పెన్షన్ పునరుద్ధరించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం, అధికారులు ఇప్పటివరకు కార్మికులకు జరిగిన నష్టాన్ని నివారించే విధంగా వెంటనే వారికి రాజ ధాని సామాజిక పెన్షన్ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం సిఆర్‌డిఏ అధికారులకు సిఐటియు యూనియన్ నేతలు, కార్మికులు సామూహిక, వ్యక్తిగత అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ సుశీల, ఎల్ సుఖవేణి, కుశలరావు, రత్నకుమారి, ఆదిలక్ష్మి, అంకాల రాజు రజిని, నారాయణ, లక్ష్మణరావు, శేషయ్య, జోజి,అరుణ్ కుమార్, సామ్రాజ్యం, వీర్లంకమ్మ, మార్తమ్మ,బోయమ్మ, వెంకటేశ్వరరావు, గురవమ్మ, ముత్యాలు, దుర్గ,హేమ, అంగన్వాడి నాయకులు రుక్మిణి, తులసి,సుజాత, ఆశా వర్కర్ల నాయకురాలు రెబక, హైకోర్టు నాయకులు శ్రీలత, ఏసుదయమ్మ, పాల్గొన్నారు.

సిఆర్‌డిఎ అధికారుల కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

పదో రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి : ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శు క్రవారం నాటికి 10 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఏనుగుల రమాదేవి, ఈ సారమ్మ, ఎస్ కే ఇమాంబి, మల్లె శివకుమారి, వేముల లక్ష్మి దీక్షలనుతుపాకుల దుర్గ భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, పోరాట కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కోర్టు తీర్పుల ప్రకారం ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, కే ఆదినారాయణ, నాగేశ్వరరావు, సూర్య ప్రకాష్, జి కమలాకర్, కె హగ్గయ్య, ఎస్కే కాసిం, ఎస్ కే భాష, ఎండి రహీం తుల్లా, ఎస్కే ఇమాంబి, డి నాగమల్లేశ్వరి, రమణ, బుజ్జి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రంగంలో వచ్చే వ్యాధుల నివారణకు కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆక్వా రంగంలో వచ్చే వ్యాధులను గుర్తించే విధంగా కొత్త ఆవిష్కరణలు చేయాలని ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలోని సైన్స్ కళాశాలలో ఉన్న ఈ అండ్ ఐటి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంబడెడ్ సిస్టమ్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ లో వాటి పాత్ర అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీని వ్యవసాయ, ఆక్వా రంగంలో కూడా విస్తరింప చేయాలని సూచించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న అమరావతిలోని విట్ ప్రొఫెసర్ అమిత్ చవాన్ మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్ అన్ని రంగాల్లో ఇతర విభాగాలైన ఐఓటి, కృత్రిమ మేధస్సు, హెచ్‌ఎమ్‌ఐ లతో కలిపి వినియో గించవచ్చునని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో స్మార్ట్ గాడ్జెట్స్ తయారు చేసేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె .వీరయ్య మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ ఇన్స్ట్రుమెంటేషన్ అవసరం ఉందని, ముఖ్యంగా వైద్య రంగంలో వీటి అవసరత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇన్చార్జి ఓఎస్డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్ మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంట్ అవసరం అన్ని రంగాల్లో ఉన్నదన్నారు. అందువల్ల ఈ కోర్సుకి అధిక ప్రాముఖ్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఫిజిటెక్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రమణ తేజ వెనిగళ్ళ మాట్లాడుతూ పరిశ్రమల్లో ఉపయోగించే ఫ్లోమీటర్స్ ఇన్స్ట్రుమెంట్ తో తయారు చేయడానికి ఎంబెడెడ్ సిస్టం ఉపయోగపడుతుందన్నారు. విశిష్ట ఇన్నోవేటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సాధు సాయి సందీప్ మాట్లాడుతూ మైక్రో కంట్రోలర్ ప్రోగ్రామింగ్ చేసే విధానం దాని అమలుపరచే విధానం వివరిస్తూ చెడు వాసనను గుర్తించే ఇన్స్ట్రుమెంట్ గురించి వివరించారు. ఈ సదస్సుకు విభాగాధిపతి ఆచార్య సంధ్యకోల్ అధ్యక్షత వహించారు. అధ్యాపకులు డాక్టర్ షర్మిల, కళ్యాణి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా వినుకొల్లు రామకృష్ణ, సభ్యులు లంకపల్లి చంద్రకళ తదితరులు

ఎపిహెచ్‌ఎంఎస్‌ఎ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షునిగా రామకృష్ణ ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఎపిహెచ్‌ఎంఎస్‌ఎ - హంస) ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా వినుకొల్లు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం విజయవాడ కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ పుష్కర హాల్‌లో జరిగిన సమావేశంలో హంస అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వినుకొల్లు రామకృష్ణతోపాటు అడహాక్ కమిటీ ఉపాధ్యక్షులుగా కెబిసి శేఖర్, ఎన్.కళ్యాణి, వై.ఆశాలత, కెఎల్ ప్రసన్న, ఎల్.శ్యామలదేవి, సంయుక్త కార్యదర్శులుగా కె.అంజనరావు, బి.భాస్కరబాబు, సిహెచ్.పిచ్చేశ్వరరావు, ఎల్.వనిత, వుమెన్ సెక్రెటరీగా ఎ.ఉష, ఆర్గనైసింగ్ సెక్రెటరీ సిహెచ్.రాజా రామకృష్ణ, పబ్లిసిటీ సెక్రెటరీగా సిహెచ్.సమతా, ట్రెజరర్‌గా ఎస్.రమణ, డిఇసి సభ్యులుగా టి.పద్మ, లంకపల్లి చంద్రకళ, లక్ష్మి, నాంచారయ్య, డి.సుబ్రహ్మణ్యం, యు.రాణి, పిఎల్.రాజేశ్వరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్, రాష్ట్ర ఆర్గనైజేంగ్ సెక్రటరీ వై.శ్రీనివాస్, కొత్త ప్రభుత్వాస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గుణదల ఇఎస్‌ఐ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యునిగా రాజేష్

ప్రజాశక్తి - నందిగామ : ఏలూరు పట్టణం నుండి ప్రకాశం జిల్లా పరిధి వరకు ఇఎస్‌ఐ చందా చెల్లించే కార్మికులకు, వారి పై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న విజయవాడ గుణదల ఇఎస్‌ఐ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా నందిగామకు చెందిన పూజారి రాజేష్‌ను నియమిస్తూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని పూజారి రాజేష్ తెలిపారు. పూజారి రాజేష్ దేశ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలకు కార్మిక చట్టాల విభాగం మేనేజర్‌గా కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. గడచిన 13 సంవత్సరాలలో ఇరు తెలుగు రాష్ట్రాలలో వేల మంది ఇఎస్‌ఐ కార్మికులకు వైద్య రీత్యా, ఇ ఎస్ ఐ నుండి కార్మికులకు వచ్చే వివిధ ప్రయోజనాలను అందివ్వడానికి, అవగాహన సదస్సులు ఆరోగ్య క్యాంపుల ఏర్పాటుకు కృషి చేశారు. పూజారి రాజేష్ నియామకం పట్ల పలువురు జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

విజయవాడ : ఆహార లోపంతో ఎదుగుదల లేని పిల్లలకు న్యూటిషన్ కిట్లను శుక్రవారం డాన్ బోస్కో నవజీవన్ సంస్థ ఆధ్వర్యంలో అంద జేశారు. పెజ్జోని పేటలో గల మీతోడు మానసిక వికాస కేంద్రంలో ఈ కిట్లను అందజేశారు. అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జోసెఫ్ తంబి మాట్లాడుతూ ఆహార విలువల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ వసంత కుమారి ఆల్ఫోన్స్, డాన్ బాస్కో లెర్నింగ్ సెంట్రెస్ స్కూల్ టీచర్స్ లలిత రేవతి రాజలక్ష్మి రమ్య సౌజన్య మాధురి శ్రావణి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

'బెల్టు'ల జోరు... ఎవరూ పట్టించుకోరు...

మామూళ్ల మత్తులో అధికారులు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గంలో అనధికారికంగా మద్యం, బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మద్యం దుకాణం పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఐదు లక్షల జరిమానా, ఇదే తప్పు రెండోసారి చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేస్తామని ఏపీ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 47(1) చెబుతున్నా అధికారులు మామూళ్ల మత్తులో జోగటంతో నియోజకవర్గ వ్యాప్తంగా బెల్టుల జోరు కొనసాగుతోంది.

నియోజకవర్గంలో15

మైలవరం నియోజకవర్గంలో మొత్తం 15 మద్యం షాపులు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నూతన మద్యం పాలసీని తీసుకువచ్చింది. జనాభా ప్రాతిపదికను బట్టి మైలవరం మండలంలో 4, రెడ్డిగూడెం 2, జి.కొండూరు 4, ఇబ్రహీంపట్నంలో 5 షాపులు ఏర్పాటు చేశారు. ఈ షాపులకు అనుబంధంగా బెల్టు నిర్వహిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

గ్రామ గ్రామాన బెల్టుల జోరు

నియోజకవర్గంలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో అనధికారికంగా మొత్తం 500 పైగానే బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల మైలవరం మండలం గణపవరం గ్రామంలో నివాసాల మధ్యలోనే బెల్టు షాపును ఏర్పాటు చేయటంతో కొంతమంది మహిళలు అసౌకర్యానికి గురై అధికారులకు ఫిర్యాదు చేశారు. మైలవరం మండలంలో పుల్లూరు, వెల్వడం, చంద్రాల, పొందుగల, గణపవరం, కొత్తగూడెం, జి.కొండూరు మండలం వెలగలేరు, వెల్లటూరు, గంగినేని, చెవుటూరు, ఆత్కూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని ఒక్కోగ్రామానికి 10కి పైగానే బెల్ట్ షాపులు ఉన్నట్లు ఆయా గ్రామాల వారు చెప్తున్నారు. బెల్టులను అరికట్టాల్సిన అధికారులే అందిన కాడికి దండుకోవటంతో ఊరూరా రాత్రి పగలు తేడా లేకుండా బెల్టులు జోరుగా సాగడంతో ఎనీ టైం మద్యం దొరుకుతుంది. బెల్టుల్లో అధిక ధరలకు విక్రయించటంతో మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారు.

బార్లను తలపిస్తున్నాయి

నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన 15 మద్యం షాపులు బార్లను తలపిస్తున్నాయి. షాపుల వద్ద సిట్టింగ్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతి తప్పనిసరి. కానీ అనుమతులతో మాకు పనేంటని అనధికారికంగా సిట్టింగ్ రూములు ఏర్పాటు చేసుకోవడంతో వైన్ షాప్‌ల వద్ద బార్లను తలపిస్తూ కోలాహలంగా ఉంటుంది. గ్లాసుల నుండి కావలసిన స్టఫ్ అంతా వైన్ షాపులు వద్ద దొరుకుతుంది.

బులియన్ గోల్డ్ సిల్వర్ మర్చంట్స్ ఆధ్వర్యంలో

బి2బి ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎపి బులియన్ గోల్డ్, సిల్వర్, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్.ఎస్.కన్వెన్షన్ సెంటర్‌లో బి2బి ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఉదయం రాష్ట్ర మునిసిపల్, అభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన జ్యూయయలరీ వర్తకులను అభినందించారు. విజయవాడ నగరంలో బంగారు ఆభరణాల జ్యూయలర్ డైమండ్ ప్రదర్శన ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను అభినందించారు. ఎపి బులియన్ గోల్డ్ సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కవలవాయి విజయకుమార్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఆధునిక డిజైన్లను పరియం చేసేందుకుగాను ఆభరణాల షోరూమ్ నిర్వాహకులు తమ డిజైన్‌లను ప్రదర్శనలో ఉంచారని తెలిపారు. దీని వల్ల ప్రాంతీయ జ్యూయలెట్స్ ఎక్కడికో వెళ్లకుండా వారి ప్రాంతంలోనే నగలను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈప్రదర్శన ద్వారా నగల వ్యాపారానికి విజయవాడ దేశ వ్యాప్తంగా ముఖ్య కేంద్రంగా ఉండబోతుందని తెలిపారు.

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలోని వ్యాపారస్తులకు ఒక చక్కని అవకాశం అన్నారు. ఈ ప్రాంతంలోని నగల వ్యాపారస్తులందరూ ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి బులియన్ గోల్డ్ సిల్వర్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ చీఫ్ స్టేట్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్, జనరల్ సెక్రటరీ శంకరరావు బొమ్మిశెట్టి, ట్రెజరర్ సేత్ అనిల్ కుమార్, యునైటెడ్ ఎగ్జిబిషన్స్ డైరెక్టర్ వి.కె. మనోజ్, సిఇవో మోహన్‌దాస్ పాల్గొన్నారు.

శిస్తు కట్టించుకోని రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి - రెడ్డిగ్గూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలో శనివారం జరగబోయే నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న రైతుల్ని రెవెన్యూ శాఖ అధికారులు శిస్తు కట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం 5:45 నిమిషాల వరకు అదుగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని, తమను ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునేందుకు అధికారులు చూస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై తహశీల్దార్ సుశీలదేవిని వివరణ కోరగా రాత్రి ఏ సమయమైనా శిస్తు కట్టించు కుంటామన్నారు.

శ్రీ చైతన్య ఇంద్ర టవర్స్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శ్రీ చైతన్య (ఇంద్ర టవర్స్) కళాశాల వార్షికోత్సవం కానూరు మన కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిదిగా ప్రముఖ కార్డియోలజిస్ట్ డాక్టర్ జె.శ్రీమన్నారాయణ హాజరయ్యారు. శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యనిర్వాహక ఎజిఎం మద్దినేని మురళీ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ, వారికి చక్కనైన దిశా నిర్దేశం చేశారు. గత ఏడాది నీట్ లో ఉత్తీర్ణులై మెడికల్ సీట్లు పొందిన విద్యార్థు లకు మరియు వివిధ స్పోర్ట్స్ లలో పతకాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను డాక్టర్ శ్రీమన్నారాయణ అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ టి.సురేష్ బాబు మెడికోలను అభినందించారు. విజేత విద్యార్థుల తల్లిదండ్రులు, పురప్రముఖులు ఈ కార్యక్రమములో పాల్గొన్నందుకు తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. అనంతరం, విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. శ్రీ చైతన్య తన విద్యా విజయాలను కొనసాగిస్తూ, మరెన్నో మైలు రాళ్లను నెలకొల్పుతుందని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన. శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యనిర్వాహక ఏ జి ఎ ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థల డీన్ శ్రీ బి రవీంద్ర పర్యవేక్షించారు. ఈ వేడుకలకు ఇంద్ర టవర్స్ ప్రిన్సిపల్స్ ఇతర విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

భూ సమస్యల పరిష్కారానికి సభలు

ప్రజాశక్తి వీరులపాడు : భూమి సమస్యల పరిష్కారమే కోసమే గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ హుస్సేన్ తెలిపారు. మండలంలోని జమ్మవరం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకునేవారు అడంగల్ లో పేర్లు తప్పులు ఉన్నవారు మరి ఏమైనా సమస్యలు ఉన్న లిఖితపూర్వకంగా అందజేస్తే సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.